Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 2] AMARAVATI, MONDAY, 14th MARCH, 2022.**

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 14th March, 2022.

## L. A. Bill No. 2 of 2022

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH CHARITABLE AND HINDU RELIGIOUS INSTITUTIONS AND ENDOWMENTS ACT, 1987.**

Be it enacted by the legislature of the State of Andhra Pradesh in the seventy-third Year of the Republic of India as follows:-

*Short title and Commencement.*

**1.** (1) This Act may be called the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Act,2022.

(2) It shall be deemed to have come into force with effect from 15th September, 2021.

*Insertion of new sections 97-C,97-D. Act 30 of 1987.*

**2.** In the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987 (hereinafter referred to as the Principal Act), after section 97-B, the following new sections shall be added, namely,-

*Nomination of special invitees to TTD Board and their terms and functions.*

"97-C. (1) Special invitees to Tirumala Titupati Devasthanams Board shall be nominated by the Government with such number of persons, not exceeding five, as the Government may deem fit.

(2) (i) The special invitees shall tender advice to TTD Board for effective functioning of the Board.

(ii) The special invitees will not have any voting right, in the meetings of the Board.

(iii) The term of special invitees to TTD Board shall be coterminous with the tenure of the TTD Board.

(iv) Their privileges shall be prescribed by the Government from time to time.

(v) Any person who incurs disqualification under Section 19(1) of the Act is not eligible to be nominated as Special invitee.

Nomination of special invitees to Tirumala Titupati Devesthanams and their terms and functions

97-D. (1) Special invitees to Tirumala Titupati Devasthanams shall be nominated by the Government with such number of persons, not exceeding fifty, as the Government may deem fit.

(2) (i) The special invitees shall tender advice to Tirumala Titupati Devasthanams for welfare of devotees / pilgrims and in providing facilities to them.

(ii) The tenure of the Invitees to the Devasthanams shall be coterminous with the TTD Board. The terms and privileges shall be as prescribed by the Government from time to time.

(iii) Any person who incurs a disqualification under Section 19(-1) of the Act is not eligible to be nominated as-Special invitee.".

Amendment of section 103.

3. In the principal Act, in section 103,-

(1) in the sub-heading, after the word " Member", the words " or Special Invitee of Tirumala Titupati Devasthanams Board or Tirumala Titupati Devasthanams" shall be inserted.

(2) in sub-section (1), after the words "ex-officio member", the words "or a special Invitee of Tirumala Titupati Devasthanams Board or Tirumala Titupati Devasthanams " shall be inserted.

(3) in sub-section (2), after the words " the member ", the words " or the Special invitee of Tirumala Titupati Devasthanams Board or Tirumala Titupati Devasthanams " shall be added.

Repeal and Savings. Ordinance No.2 of 2022.

4. (1) The Andhra Pradesh 'Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Ordinance, 2022 is hereby repealed.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

An Act further to amend the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act and to validate the Notifications issued by the Government in nominating special invitees to TTD Board and Tirumala Tirupati Devasthanams and other matters.

The TTD has dedicated itself to serving pilgrims who visit Tirumala and Tirupati and provides facilities to make "their pilgrimage a unique and spiritual experience while also working towards preserving the serenity and sanctity of the sacred Tirumala-Tirupati area. Thus, the scope of TTD administration spans across fields of development, works, engineering, finance and accounting, marketing, media and publication, forestry, water supply and human resource management. The scale and scope of these activities necessitate the inclusion of special invitees from various fields so that the trust board and Tirumala Tirupati Devasthanams is adequately equipped by virtue of its size, expertise and the cumulative experience of the members to successfully administer TTD;

In view of the above and in order to preserve the social economic religious and environmental character of the TTD and to abide by the principles of welfare for pilgrims devotees and the public at large, it is necessary to appoint special invitees to TTD Board. The Special invitee will be given privileges on par with the Members of the TTD Board regarding darshan of Lord Sri Venkateswara Swamy. However, the ' said invitees would not interfere with the functioning of the TTD Board nor vote in any proceedings, except to the limited extent of sharing their inputs for the betterment of the amenities to the pilgrims of TTD;

In pursuance thereof the Government by way notifications, nominated special invitees to TTD Board and Tirumala Tirupati Devasthanams vide GOMS No.568 and 569 dt. 15.09.2021. The Hon'ble High Court of Andhra Pradesh was pleased to pass interim orders in Writ Petitions suspending such nomination on prima facie opinion that the nomination of special invitees are not in accordance with Section 96(1) of Act, 1987, whereby TTD Board and Tirumala Tirupati Devasthanams have not been in position to avail the services of special invitees to achieve better administration;

The amendments proposed vide this Ordinance with retrospective effect, with effect from the date on which the Govt, appointed the special invitees to provide legislative sanction for the said appointments, and in order to remove the basis for

the interim orders passed by the Hon'ble High Court and to validate such appointments;

Due to the prevalence of COVID-19 pandemic, the sessions of the Legislature is not likely to be commence and/or legislative business is likely be transacted in near future;

Accordingly, Government have decided to amend the said provision of the Act suitably. It has therefore become necessary to amend the said Act.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Ordinance, 2022 (A.P. Ordinance No.2 of 2022) was promulgated by the Governor on the 9th February, 2022.

The Bills seeks to replace the said Ordinance.

**VELAMPALLI SRINIVASA RAO,**
MINISTER FOR ENDOWMENTS.

**MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION**

Clause 2, of the Bill authorizes the Government to issue notifications in respect of the matters specified therein and generally to cany out the purposes of the Act.

All such notifications issued, which are intended to cover the matters mostly of procedural in nature are to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**VELAMPALLI SRINIVASA RAO,**
MINISTER FOR ENDOWMENTS.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment ) Bill, 2022, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**VELAMPALLI SRINIVASA RAO,**
MINISTER FOR ENDOWMENTS.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు
# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2022, మార్చి నెల, 14వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2022లోని 2వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై మూడవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (సవరణ) చట్టము, 2022 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది 2021, సెప్టెంబరు 15వ తేదీ నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987 (ఇందు ఇక మీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 97-బీ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది క్రొత్త పరిచ్ఛేదములను చేర్చవలెను, అవేవనగా,- 97-సీ, 97-డీ అను క్రొత్త పరిచ్ఛేదములను చొప్పించుట. 1987లోని 30వ చట్టము.

టిటిడి బోర్డుకు ప్రత్యేక ఆహ్వానితుల నామనిర్దేశము మరియు పదవీకాలము మరియు కృత్యములు.

1. "97-సీ. (1) ప్రభుత్వము సముచితమని భావించిన విధంగా ఐదుగురికి మించకుండా తిరుమల తిరుపతి దేవస్థానముల బోర్డుకు ప్రభుత్వము ప్రత్యేక ఆహ్వానితులను నామనిర్దేశము చేయవలెను.

(2) (i) ప్రత్యేక ఆహ్వానితులు, బోర్డు సమర్థవంతముగా కృత్యములను నెరవేర్చుటకు టిటిడి బోర్డుకు అవసరమైన సలహాలను ఈయవలెను.

(ii) ప్రత్యేక ఆహ్వానితులు బోర్డు సమావేశములలో ఏ విధమైన ఓటు హక్కును కలిగివుండరు.

(iii) టిటిడి బోర్డు యొక్క ప్రత్యేక ఆహ్వానితుల పదవీకాలము టిటిడి బోర్డు యొక్క పదవీకాలానికి సమానముగా ఉండవలెను.

(iv) వారి ప్రత్యేక హక్కులు, ఆయా సమయములలో ప్రభుత్వముచే విహితపరచబడవలెను.

(v) ఈ చట్టపు 19(1)వ పరిచ్ఛేదము క్రింద అనర్హతకు గురైన ఎవరేని వ్యక్తి ప్రత్యేక ఆహ్వానితునిగా నామనిర్దేశము చేయుటకు అర్హుడు కాదు.

తిరుమల తిరుపతి దేవస్థానములకు ప్రత్యేక ఆహ్వానితుల నామనిర్దేశము మరియు వారి పదవీకాలము మరియు కృత్యములు.

2. 97-డీ. (1) ప్రభుత్వము సముచితమని భావించిన విధంగా ఏబది మందికి మించకుండా, తిరుమల తిరుపతి దేవస్థానములకు ప్రభుత్వము ప్రత్యేక ఆహ్వానితులను నామనిర్దేశము చేయవలెను.

(2) (i) ప్రత్యేక ఆహ్వానితులు, భక్తులు/యాత్రికుల సంక్షేమము కొరకు మరియు వారికి సదుపాయములను కల్పించుటలో తిరుమల తిరుపతి దేవస్థానములకు అవసరమైన సలహాలను ఈయవలెను.

(ii) దేవస్థానముల ఆహ్వానితుల యొక్క పదవీకాలము టిటిడి బోర్డు పదవీకాలానికి సమానముగా ఉండవలెను. వారి పదవీకాలము మరియు ప్రత్యేక హక్కులు ఆయా సమయములలో ప్రభుత్వముచే విహితపరచబడవలెను.

(iii) ఈ చట్టపు 19(1)వ పరిచ్ఛేదము క్రింద అనర్హతకు గురైన ఎవరేని వ్యక్తి ప్రత్యేక ఆహ్వానితునిగా నామనిర్దేశము చేయుటకు అర్హుడు కాదు.".

103వ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టములోని 103వ పరిచ్ఛేదములో,-

(1) ఉప-శీర్షికలో "సభ్యుడు" అను పదము తరువాత "లేదా తిరుమల తిరుపతి దేవస్థానముల బోర్డు లేదా తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రత్యేక ఆహ్వానితుడు" అను పదములను చొప్పించవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో "పదవీరీత్యా సభ్యుడు" అను పదముల తరువాత "లేదా తిరుమల తిరుపతి దేవస్థానముల బోర్డు లేదా తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రత్యేక ఆహ్వానితుడు" అను పదములను చొప్పించవలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (2)లో "సభ్యుడు" అను పదముల తరువాత "లేదా తిరుమల తిరుపతి దేవస్థానముల బోర్డు లేదా తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రత్యేక ఆహ్వానితుడు" అను పదములను చేర్చవలెను.

రద్దు మరియు వ్యావృత్తులు. 2022లోని 2వ అధ్యాదేశము.

4. (1) ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (సవరణ) అధ్యాదేశము, 2022 ఇందుమూలముగా రద్దు చేయబడినది.

(2) అట్టి రద్దుతో సంబంధం లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద చేసిన ఏదేని లేదా తీసుకున్న ఏదేని చర్య ఈ చట్టం క్రింద చేసిన లేదా తీసుకున్నదిగా భావించబడవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

టిటిడి బోర్డు మరియు తిరుమల తిరుపతి దేవస్థానములకు ప్రత్యేక ఆహ్వానితులను నామనిర్దేశము చేయుటకు ప్రభుత్వముచే జారీ చేయబడు అధిసూచనలకు శాసనమాన్యతను కల్పించుటకు మరియు ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టమును మరియు ఇతర విషయములను ఇంకనూ సవరించుటకైన చట్టము.

తిరుమల మరియు తిరుపతిని సందర్శించిన భక్తులకు సేవలందించాలని మరియు పవిత్రమైన తిరుమల-తిరుపతి ప్రాంతం యొక్క ప్రశాంతత మరియు పవిత్రతను పరిరక్షించే దిశగా పనిచేస్తున్న క్రమంలో వారియొక్క తీర్థయాత్ర ఒక విశిష్టమైన మరియు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించే విధంగా చేయడానికి సౌకర్యాలు కల్పించాలని టిటిడి తనకు తానుగా అంకితమయినది. ఆ ప్రకారంగా, టిటిడి. యొక్క పరిపాలనా పరిధి అభివృద్ధి, పనులు, ఇంజనీరింగ్, ఆర్థిక మరియు లెక్కలు, మార్కెటింగ్, ప్రసార మాధ్యమాలు మరియు ప్రచురణ, అడవుల పెంపకం, త్రాగునీటి సరఫరా మరియు మానవ వనరుల నిర్వహణ రంగాల వారీగా విస్తరించినది. ఈ కార్యకలాపాల పరిమాణం మరియు పరిధి వివిధ రంగాల నుండి ప్రత్యేక ఆహ్వానితులను చేర్చుకోవలసిన ఆవశ్యకతను కల్పిస్తున్నది. అందువలన టిటిడి విజయవంతంగా అమలుపరచడానికి దాని పరిమాణం, నిపుణత మరియు సభ్యుల యొక్క సమ్మిళిత అనుభవరీత్యా ట్రస్టు బోర్డు మరియు తిరుమల తిరుపతి దేవస్థానములు తగినంత మందిని సిద్ధం చేసుకోవలసివున్నది.

పై పరిస్థితి దృష్ట్యా, టిటిడి యొక్క సామాజిక, ఆర్థిక, మతపరమైన మరియు పరిసరాల స్వభావాన్ని పరిరక్షించడానికి మరియు యాత్రికులు, భక్తులు మరియు ప్రజలకు పెద్ద ఎత్తున సంక్షేమ నియమాలకు కట్టుబడి ఉండటానికి, టిటిడి బోర్డుకు ప్రత్యేక ఆహ్వానితులను నియమించవలసిన అవసరమున్నది. శ్రీవేంకటేశ్వరస్వామి వారి దర్శనమునకు సంబంధించి టిటిడి బోర్డు సభ్యులతో సమానంగా, ప్రత్యేక ఆహ్వానితులకు విశేష హక్కులు కల్పించబడును. అయితే, సదరు ఆహ్వానితులు, టిటిడి యాత్రికులకు సౌకర్యాలను మెరుగుపరచడం కోసం తమ యొక్క అభిప్రాయాలను పరిమిత పరిధిలో పంచుకోవడం మినహాయించి, టిటిడి బోర్డు పనితీరులో జోక్యం చేసుకోరాదు, ఏవేని కార్యకలాపాలలో ఓటు చేయరాదు.

పై విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, 15-09-2021వ తేదీగల, జి.ఓ.ఎం.ఎస్.నెం.568 మరియు 569లలో ప్రభుత్వము అధిసూచనల ద్వారా టిటిడి బోర్డు మరియు తిరుమల తిరుపతి దేవస్థానములకు ప్రత్యేక ఆహ్వానితులను నామనిర్దేశము చేసినది. ప్రత్యేక ఆహ్వానితుల నామనిర్దేశము, 1987వ చట్టములోని 96(1)వ పరిచ్ఛేదమునకు అనుగుణంగా జరగలేదని రిట్ పిటీషన్‌లో గౌరవ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానము ప్రాథమికంగా అభిప్రాయపడి సదరు నామనిర్దేశమును నిలుపుదలచేస్తూ మధ్యంతర ఉత్తరువులు జారీచేసింది. తద్వారా, ఉత్తమ సేవలందించాలనే టిటిడి బోర్డు మరియు తిరుమల తిరుపతి దేవస్థానములు, ప్రత్యేక ఆహ్వానితుల సేవలను వినియోగించుకొనే స్థితిలో లేదు.

సదరు నియామకాలకు శాసనిక మంజూరును కల్పించడానికి మరియు గౌరవ ఉన్నత న్యాయస్థానం జారీచేసిన మధ్యంతర ఉత్తరువులకు మూలాధారాన్ని తొలగించడానికి మరియు అట్టి నియామకాలకు శాసనమాన్యతను కల్పించడానికి ప్రభుత్వము ప్రత్యేక ఆహ్వానితులను నియమించిన తేదీ నుండి అనగా పూర్వపు తేదీ నుండి అమలులోకి వచ్చే విధంగా ఈ అధ్యాదేశము ద్వారా సవరణలను ప్రతిపాదించినది.

కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి కారణంగా, శాసనమండలి సమావేశములు ప్రారంభం కాకపోవచ్చును మరియు/లేదా సమీప భవిష్యత్తులో శాసనిక కార్యకలాపాలు జరగవచ్చును.

తదనుసారంగా, చట్టములోని సదరు నిబంధనను తగురీతిగా సవరించాలని ప్రభుత్వము నిర్ణయించినది. అందువలన సదరు చట్టమును సవరించవలసిన అవసరమున్నది.

శాసనమండలి, నిరవధికంగా వాయిదాపడి అప్పుడు సమావేశంలో లేనందుననూ, పై నిర్ణయాన్ని వెంటనే అమలుచేయాలని నిర్ణయించి, ఫిబ్రవరి 9, 2022వ తేదీన గవర్నరు ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (సవరణ) అధ్యాదేశము, 2022 (2022లోని 2వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను జారీ చేశారు.

సదరు అధ్యాదేశము స్థానములో ఈ బిల్లు ప్రవేశపెట్టాలని ఉద్దేశిస్తున్నది.

వెలంపల్లి శ్రీనివాసరావు,
దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 2 వాటిలో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచనలు జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచనలు చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

వెలంపల్లి శ్రీనివాసరావు,
దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (సవరణ) బిల్లు, 2022ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

వెలంపల్లి శ్రీనివాసరావు,
దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి.

పి. బాలకృష్ణమాచార్యులు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.